Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 180 బుధవారం 21-05-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# ఆ రెండు స్థానాలు బెట్టింగ్ రాయుళ్ల హాట్ సీట్లు..

హైదరాబాద్: రాష్టంలో బెట్టింగ్‌ల సీజన్ నడుస్తోంది.. మెదక్, జహీరాబాద్ స్థానాలపై పందెం రాయుళ్లు జోరుగా బెట్టింగ్ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. ఇప్పుడు కొంత మంది బెట్టింగ్ క్రికెట్ కోసం కాకుండా ఎక్కడ ఏ పార్టీ గెలుస్తుందని తెగ పందేలు కాస్తున్నారు. అవును ఇప్పుడు ఇలాంటి బెట్టింగులే ఎక్కువ నడుస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు అనే చర్చ బాగా జరుగుతుంది. గెలుపు గుర్రాలపై బెట్టింగులు కాస్తున్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ఎప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ స్థానాల్లో గెలిచే గెలుపు గుర్రలపై రాజకీయ నేతలే కాకుండా.. సామాన్య ప్రజానీకం కూడా లక్షల్లో బెట్టింగ్ కాస్తున్నారు. రాష్ట రాజకీయాలలో ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాలు రసవత్తరంగా ఉంటాయి. ఏ రాజకీయ విశ్లేషకుడు కూడా ఈ స్థానాలపై ఖచ్చితమైన వివరణ ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. ఇక్కడి ప్రజలు కూడా ఎప్పుడు ఎలాంటి తీర్పు ఇస్తారో ఎవ్వరికి అంతుచిక్కని పరిస్థితి నెలకొంది. అందుకే రాష్టంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా అందరి చూపు ఉమ్మడి మెదక్ జిల్లా వైపే వుంటుంది.




ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి మెదక్ పార్లమెంట్ స్థానం1952లో ఏర్పాడింది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం 2002లో డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సిఫార్సుల ఆధారంగా ఏర్పాటై 2008లో ఉనికిలోకి వచ్చింది. 1980లో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీమతి ఇందిరాగాంధీ పోటీ చేసి గెలుపొందగా.. 2009లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సురేష్ షెట్కార్ గెలుపొందారు. అప్పటి నుంచి ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారాయి. కానీ గత పది సంవత్సరాలు గా ఆ కంచుకోటను బీఆర్ఎస్ పార్టీ ఆక్రమించుకుంది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండటం తో సీన్ మారింది. ఈ రెండు స్థానాల్లో గెలుపొందలని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో కృషి చేసింది. బీజేపీ కూడా అంతే స్థాయిలో వర్క్ అవుట్ చేసింది. గతంలో పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులు అందరు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. మిగిలిన పార్టీలు కూడా ఈ స్థానాలను సీరియస్‌గా తీసుకున్నారు. ఈ స్థానాలు రాష్టంలోనే ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి నీలంమధు, బీజేపీ నుండి రఘునందన్ రావు, బీఆర్ఎస్ నుండి వెంకట్ రామ్ రెడ్డి పోటీ చేయగా.. ఇక జహీరాబాద్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ శేట్కర్, బీజేపీలో బీబీ పాటిల్, బీఆర్ఎస్ నుండి గాలి అనిల్ కుమార్ పోటీ చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్ని పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించడానికి బాగా కష్ట పడ్డాయి. ఆయ పార్టీలకు సంబంధించిన ఇతర రాష్టాల నేతలను సైతం తీసుకువచ్చి ప్రచారం చేయించడం ద్వారా ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. మే 13న ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగాయి. ఇదంతా ఒక వైపు అయితే, మరో వైపు తామే గెలుస్తాము అన్న విశ్వాసం రాజకీయ నాయకుల నుండి కార్యకర్తల వరకు, సామాన్య జనం కూడా ఈ రెండు స్థానాలపై లక్షల్లో పందేలు కాస్తున్నారు. ఒకరు డబ్బులతో పందేలు కాస్తుంటే.. మరికొందరు తమ స్థిరచర ఆస్తులను సైతం పందేల్లో పెడుతున్నారని సమాచారం. ఈ ఉత్కంఠకు తెర పడాలంటే ఇంకో 15రోజులు వేచి చూడాల్సిందే.

# రాజీవ్ గాంధీ వర్ధంతి.. ఢిల్లీలోని వీరభూమిలో ప్రముఖుల నివాళి



ఢిల్లీ: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా నేడు ఢిల్లీలోని వీర్ భూమిలోని రాజీవ్ సమాధి వద్ద పలువురు నివాళులర్పించారు..కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ కూడా రాజీవ్ సమాధిపై పుష్ప గుచ్చాలు ఉంచి అంజలి ఘటించారు. మాజీ మంత్రి చిదంబర్, సచిన్ పైలట్ వంటి ఇతర నాయకులు కూడా మాజీ ప్రధానికి నివాళు లు అర్పించారు. ప్రధాని నరేంద్రమోదీ ఈ రోజు ఆయనకు నివాళులు అర్పించారు. " మన మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారికి నా నివాళులు" అంటూ ఎక్స్‌లో ప్రధాని ట్వీట్ చేశారు. 1984లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హత్య తర్వాత రాజీవ్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984లో 40 ఏళ్ల వయసులో పదవీ బాధ్యతలు చేపట్టారు. అత్యంత చిన్న వయసులో ప్రధాని అయ్యారు. డిసెంబర్ 2, 1989 వరకు భారతదేశ ప్రధానిగా పనిచేశారు. తమిళనాడు శ్రీపెరంబుదూర్ ఎన్నికల ర్యాలీకి వెళ్లిన సమయంలో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం(ఎల్టీటీఈ) ఆత్మాహుతి దాడిలో మే 21, 1991లో మరణించారు.

# రాజీవ్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ నివాళి



హైదరాబాద్: ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలోని సోమాజిగూడలో నేడు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. %ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంత రావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహవారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## - రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి భరోసా



హైదరాబాద్: తెలంగాణలో గతకొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలైంది. ధాన్యం అమ్మేందుకు మార్కెట్లకు తీసుకొచ్చినా.. సరైన సౌకర్యాలు లేకపోవటంతో వర్షానికి తడిసి మ్నొలకెత్తుతున్నాయి. దీంతో అన్నదాతలు పరేషాన్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్ చెప్పారు. తడిచిన ధాన్యం కూడా కొంటామని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామన్నారు. గాంధీభవన్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వారిని ఆదుకుంటామని చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి సీరియస్ అయ్యారు. ఇది సరైన విధానం కాదని అన్నారు. అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. సీజన్ కు 15 రోజుల ముందు నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి వడ్లను కొంటున్నామని ఆయన వెల్లడించారు. గతంలో కంటే ఎక్కువగా 7,215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువగా తాము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కొన్న ధాన్యానికి కేవలం మూడు రోజులలోనే రైతుల ఖాతాలలో నగదును జమ చేస్తున్నామని చెప్పారు..తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని భట్టి విమర్శించారు. తమ ప్రభుత్వంలో తడిచిన, మొలకెత్తిన ధాన్యానికి కూడా ఎంఎస్‌పీ ఇచ్చి కొంటామని అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని.. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. రైతులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే రైతన్నలు ఆధునిక సాంకేతిను అందిపుచ్చుకోవాలని.. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని అనురించాలని కోరారు ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని, తాము వర్షాలకు తడిచిన ధాన్యం కూడా కొంటున్నామని, ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని భట్టి చురకలంటించారు. 15 రోజులు ముందుగానే ధాన్యం కొంటున్నామని, గతంలో కంటే ఎక్కువగా 7215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఎక్కువగా తాము ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం జరగకుండా చూస్తామని, చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా, నిశ్చింతగా ఉండాలని భట్టి స్పష్టం చేశారు. నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, వాతావరణ శాఖ సూచనలను రైతులకు అందించాలని, వర్షసూచనపై ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఇది రైతు వ్యతిరేక పాలనే- ట్విట్టర్‌లో కాంగ్రెస్ పై కెటిఆర్ ధ్వజం

- ప్రతి గింజ కొంటామన్నారు
- వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు
- రైతు బంధు ,రైతు భరోసాపై ధీమా ఎక్కడ
- సన్న వడ్లకే బోనస్ అంటూ దగా
- కొనుగోళ్ల కేంద్రాలలో రైతుల కష్టాలు అనంతం
- ట్విట్టర్ తో కాంగ్రెస్ పై కెటిఆర్ ధ్వజం



హైదరాబాద్: వరిపంటకు బోనస్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం నాడు ఎక్స్ వేదికగా స్పందించిన కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసంపై షాకింగ్ పోస్ట్ పెట్టారు. ఇది ప్రజా పాలన కాదని.. రైతు వ్యతిరేక పాలన అని విమర్శలు గుప్పించారు కేటీఆర్. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. %'ఇది కపట కాంగ్రెస్ మార్కు మోసం.. దగా.. నయవంచన.. గ్యారెంటీ కార్డులో.. "వరిపంటకు" రూ. 500 బోనస్ అని ప్రకటించి.. ఇప్పుడు "సన్న వడ్లకు మాత్రమే" అని సన్నాయి నొక్కులు నొక్కుతారా ?? ప్రచారంలో ప్రతి గింజకు అని ఊదరగొట్టి.. ప్రభుత్వంలోకి రాగానే చేతులెత్తేస్తారా ?? ఇది ప్రజా పాలన కాదు.. రైతు వ్యతిరేక పాలన. నిన్నటిదాకా సాగునీరు ఇవ్వక సావగొట్టారు.. కరెంట్ కోతలతో పంటలను ఎండగొట్టారు.. కష్టించి పండించిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాలపాలు చేసి ఆగం చేశారు. ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ. 15 వేలు రైతుభరోసా అన్నారు .. ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు రూ. 12000 వేలు అన్నారు.. వేయలేదు. ప్రతి

మిగతా 2లో

# నర్సింగ్ ఆఫీసర్లకు 4 నెలలుగా జీతాలేవీ?: హరీశ్ రావు



హైదరాబాద్: కొత్తగా నియమితులైన నర్సింగ్ ఆఫీసర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం 4 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 7 వేల మంది నర్సింగ్ ఆఫీసర్ల రిక్రూట్మెంట్ ఘనతను తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ సర్కార్ వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. దీనిపై సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 'ఎల్బీ స్టేడియం వేదికగా అట్టహాసంగా నియామక పత్రాలు అందించి గాలికి వదిలేసింది తప్ప, వారి జీత భత్యాల గురించి అస్సలు పట్టించుకోవడం లేదు. దీంతో డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు జీతాలు అందక అష్టకష్టాలు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు లేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం

మిగతా 2లో

- కాంగ్రెస్ సర్కార్ వారిని గాలికి వదిలేసిందని మండిపాటు
- జీతభత్యాల గురించి పట్టించుకోవడం లేదని ఆగ్రహం
- జీతాలు అందక 4 వేల మంది మెడికల్ ఆఫీసర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన
- సామాజిక వేదిక 'ఎక్స్' ద్వారా ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన మాజీ మంత్రి

# తెలంగాణలోని 10 వర్సిటీలకు ఇన్‌ఛార్జి వీసీల నియామకం



2లో

- నేటితో ముగిసిన గత వీసీల పదవీ కాలం
- ఇన్‌ఛార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారుల నియామకం
- ఉస్మానియా యూనివర్సిటీకి దాన కిశోర్
- జేఎన్‌టీయూ బాధ్యతలను బుర్ర వెంకటేశ్‌కు అప్పగింత
- కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా వాకాటి కరుణ

# తెలంగాణలోని 10 వర్సిటీలకు ఇన్‌ఛార్జి వీసీల నియామకం

**- నేటితో ముగిసిన గత వీసీల పదవీ కాలం - ఇన్‌ఛార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారుల నియామకం - ఉస్మానియా యూనివర్సిటీకి దాన కిశోర్**

**- జేఎన్‌టీయూ బాధ్యతలను బుర్ర వెంకటేశ్‌కు అప్పగింత - కాకతీయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా వాకాటి కరుణ**

రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నేటితో గత వీసీల పదవీ కాలం ముగిసింది. బీఆర్ఎస్ సర్కార్ 2021 మే 22న పది వర్సిటీలకు వీసీలను నియమించింది. ఓయూ, కాకతీయ, జేఎన్‌టీయూ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, జవహర్‌లాల్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీల వీసీల పదవీ కాలం ఇవాళ్టితో ముగియడంతో సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇన్‌ఛార్జి వీసీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీకి దాన కిశోర్, జేఎన్‌టీయూ బాధ్యతలను బుర్ర వెంకటేశ్‌కు అప్పగించింది. కాకతీయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా వాకాటి కరుణ, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ రిజ్వి, తెలంగాణ వర్సిటీకి సందీప్ సుల్తానియా, తెలుగు యూనివర్సిటీకి వీసీగా శైలజ రామయ్యర్ నియమితులయ్యారు. అలాగే మహాత్మా గాంధీ వర్సిటీకి నవీన్ మిట్టల్, శాతవాహన వర్సిటీకి సురేంద్ర మోహన్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌కి జయేశ్ రంజన్, పాలమూరు వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా నదీం అహ్మద్‌ను నియమించింది.


# ఇది రైతు వ్యతిరేక పాలనే- ట్విట్టర్‌లో కాంగ్రెస్‌పై కెటిఆర్ ధ్వజం

రైతుకు డిసెంబర్ 9నే..రెండు లక్షల రుణమాఫీ అన్నారు.. చేయలేదు. నేడు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయటపెట్టారు.' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు కేటీఆర్.కేవలం సన్న వడ్లకు మాత్రమే రూ. 500 బోనస్ ప్రకటిస్తామంటూ కేబినెట్ భేటీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇది కపట కాంగ్రెస్ మార్కు మోసమని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రైతులను బోనస్ పేరుతో నమ్మించి వారి ఓట్లు పొందాక ఇప్పుడు కేవలం సన్న వడ్లకే బోనస్ ప్రకటించడం నయవంచనకు పాల్పడటమేనని విమర్శించారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.'వరి పంటకు రూ. 500 బోనస్ అని ప్రకటించి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతారా ? ప్రచారంలో ప్రతి గింజకు అని ఊదరగొట్టి ప్రభుత్వంలోకి రాగానే చేతులెత్తేస్తారా ?? ఇది ప్రజా పాలన కాదు. రైతు వ్యతిరేక పాలన. నిన్నటిదాకా సాగునీరు ఇవ్వక సావగొట్టారు. కరెంట్ కోతలతో పంటలను ఎండగొట్టారు. కష్టించి పండించిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాలపాలు చేసి ఆగం చేశారు. ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు రైతుభరోసా అని ప్రకటించి ఇప్పటికీ ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు రూ. 12,000 వేలు బ్యాంకు ఖాతాల్లో వేస్తామని ఇంకా వేయలేదు. ప్రతి రైతుకు డిసెంబర్ 9నే రూ. 2 లక్షల రుణమాఫీ చెప్పి చేయలేదు. నేడు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయటపెట్టారు' అంటూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు.'ఓట్ల నాడు ఒకమాట.. నాట్ల నాడు మరోమాట చెప్పడమే కాంగ్రెస్ నైజం. అసెంబ్లీ ఎన్నికల్లో గాలిమాటలతో గారడీ చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు డబ్బాలో పడగానే 4 కోట్ల ప్రజల సాక్షిగా తన నిజస్వరూపాన్ని బయటపెట్టింది కాంగ్రెస్ సర్కారు. ఎద్దేడ్చిన యవుసం. రైతేడ్చిన రాజ్యం నిలబడదు. నమ్మి ఓటేసినందుకు.. రైతుల గొంతు కోసిన కాంగ్రెస్ సర్కారును అన్నదాతలు ఇక వదిలిపెట్టరు. పల్లెపల్లెనా ప్రశ్నిస్తారు.. తెలంగాణ వ్యాప్తంగా నిలదీస్తారు. కపట కాంగ్రెస్ పై సమరశంఖం పూరిస్తారు. నేటి నుంచి రైతన్నల చేతిలోనే. కాంగ్రెస్ సర్కారుకు కౌంట్ డౌన్ షురూ' అంటూ కేటీఆర్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. జై కిసాన్, జై తెలంగాణ అంటూ పోస్ట్ ను ముగించారు.

# నర్సింగ్ ఆఫీసర్లకు 4 నెలలుగా జీతాలేవీ?: హరీశ్ రావు

స్పందించి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలును తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను' అని హరీశ్ రావు తన పోస్ట్ లో పేర్కొన్నారు.తన పోస్ట్ లో డీఎంఈ తెలంగాణను ట్యాగ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ఫెయిల్డ్ తెలంగాణ, కాంగ్రెస్ ఫెయిల్స్ తెలంగాణ పేర్లతో హ్యాష్ ట్యాగ్ లను జత చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన రిక్రూట్‌మెంట్ ఘనతను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుందని విమర్శించారు. ఉద్యోగిలిచ్చిన్లు క్రెడిట్ కొట్టిసిన రేవంత్ ప్రభుత్వం వారికి జీతాలు మాత్రం ఇవ్వటం లేదన్నారు. గత నాలుగు నెలలుగా వారికి జీతభత్యాలు ఆగిపోయాయని ఈ మేరకు ట్వీట్ చేశారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 7 వేల మంది నర్సింగ్ ఆఫీసర్ల రిక్రూట్మెంట్ ఘనతను తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. నాలుగు నెలలుగా వారికి జీతాలు మాత్రం చెల్లించడం లేదు. ఎల్బీ స్టేడియం వేదికగా అట్టహాసంగా నియామక పత్రాలు అందించి గాలికి వదిలేసింది తప్ప, వారి జీత భత్యాల గురించి అస్సలు పట్టించుకోవడం లేదు. దీంతో డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు జీతాలు అందక అష్టకష్టాలు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లులేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలును తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను.' అనిహరీశ్ రావు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఇక్కడ విదేశీ ఛానెల్‌ని చూస్తే జైలు శిక్ష.. జనాభాలో 1 శాతం మందికి మాత్రమే ఇంటర్నెట్.. విచిత్రమైన రూల్స్



ఈ దేశంలో మీరు కోరుకున్నంత టీవీ చూడలేరు. దేశంలో మూడు-నాలుగు ఛానెల్‌లు మాత్రమే చూసేందుకు అనుమతి ఉంటుంది. అలాగే ఇతర దేశాల వార్తలను వాటిలో చూపించరు. ఆ దేశ జనాభాలో1 శాతం మందికి మాత్రమే ఇంటర్నెట్ సదుపాయం ఉందంటే మీరు ఆశ్చర్యపోతారు. ఈ దేశం ఉత్తర కొరియా. నియంత కిమ్ జాంగ్ ఉన్ నేతృత్వంలోని విచిత్రమైన నిబంధనల కారణంగా దేశం..%ఈ దేశంలో మీరు కోరుకున్నంత టీవీ చూడలేరు. దేశంలో మూడు-నాలుగు ఛానెల్‌లు మాత్రమే చూసేందుకు అనుమతి ఉంటుంది. అలాగే ఇతర దేశాల వార్తలను వాటిలో చూపించరు. ఆ దేశ జనాభాలో1 శాతం మందికి మాత్రమే ఇంటర్నెట్ సదుపాయం ఉందంటే మీరు ఆశ్చర్యపోతారు.ఈ దేశంలో మీరు కోరుకున్నంత టీవీ చూడలేరు. దేశంలో మూడు-నాలుగు ఛానెల్‌లు మాత్రమే చూసేందుకు అనుమతి ఉంటుంది. అలాగే ఇతర దేశాల వార్తలను వాటిలో చూపించరు. ఆ దేశ జనాభాలో1 శాతం మందికి మాత్రమే ఇంటర్నెట్ సదుపాయం ఉందంటే మీరు ఆశ్చర్యపోతారు.

ఈ దేశం ఉత్తర కొరియా. నియంత కిమ్ జాంగ్ ఉన్ నేతృత్వంలోని విచిత్రమైన నిబంధనల కారణంగా దేశం ప్రస్తుతం వార్తల్లో ఉంది. మీడియా కథనాల ప్రకారం.. ఇక్కడి ప్రజలకు బయటి న్యూస్ ఛానెల్‌లను చూడలేనందున బయటి ప్రపంచం గురించి పెద్దగా సమాచారం ఉండదు. మీడియా పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ప్రభుత్వానికి ఏం కావాలో మాత్రమే టీవీల్లో చూపిస్తున్నారు.ఈ దేశం ఉత్తర కొరియా. నియంత కిమ్ జాంగ్ ఉన్ నేతృత్వంలోని విచిత్రమైన నిబంధనల కారణంగా దేశం ప్రస్తుతం వార్తల్లో ఉంది. మీడియా కథనాల ప్రకారం.. ఇక్కడి ప్రజలకు బయటి న్యూస్ ఛానెల్‌లను చూడలేనందున బయటి ప్రపంచం గురించి పెద్దగా సమాచారం ఉండదు. మీడియా పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ప్రభుత్వానికి ఏం కావాలో మాత్రమే టీవీల్లో చూపిస్తున్నారు.విదేశీ ఛానళ్ల ప్రసారాలను ఏ విధంగా చూసినా, వింటూ పట్టుబడితే కఠినంగా దారుణంగా శిక్షిస్తారు. జైలుకు కూడా వెళ్లాల్సి రావచ్చు. దేశం పేద ఆర్థిక వ్యవస్థ, కరువు గురించి ఎటువంటి వార్తలు చూపించరు.

విదేశీ ఛానళ్ల ప్రసారాలను ఏ విధంగా చూసినా, వింటూ పట్టుబడితే కఠినంగా దారుణంగా శిక్షిస్తారు. జైలుకు కూడా వెళ్లాల్సి రావచ్చు. దేశం పేద ఆర్థిక వ్యవస్థ, కరువు గురించి ఎటువంటి వార్తలు చూపించరు.ఉత్తర కొరియాలో దాదాపు చాలా చోట్ల ఇంటర్నెట్ ఉండదు. ఒక నివేదిక ప్రకారం, జూలై 2022 నాటికి కేవలం 20,000 మంది మాత్రమే ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. ఇది ఉత్తర కొరియా మొత్తం జనాభాలో 0.1 శాతం మాత్రమే. ప్రపంచంలోనే అతి తక్కువ సంఖ్యలో ఇంటర్నెట్ ఉన్న ప్రాంతం ఇది.ఉత్తర కొరియాలో దాదాపు చాలా చోట్ల ఇంటర్నెట్ ఉండదు. ఒక నివేదిక ప్రకారం, జూలై 2022 నాటికి కేవలం 20,000 మంది మాత్రమే ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. ఇది ఉత్తర కొరియా మొత్తం జనాభాలో 0.1 శాతం మాత్రమే. ప్రపంచంలోనే అతి తక్కువ సంఖ్యలో ఇంటర్నెట్ ఉన్న ప్రాంతం ఇది.ఉత్తర కొరియాలో కూడా న్యూస్ పోర్టల్‌లు లేవు. ఇప్పటికీ ఇక్కడ 3%+% మొబైల్ ఫోన్లు ఉన్నాయి. స్థానికులు కూడా విదేశీయులతో ఫోన్‌లో మాట్లాడలేరని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.

ఉత్తర కొరియాలో కూడా న్యూస్ పోర్టల్‌లు లేవు. ఇప్పటికీ ఇక్కడ మొబైల్ ఫోన్లు ఉన్నాయి. స్థానికులు కూడా విదేశీయులతో ఫోన్‌లో మాట్లాడలేరని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.

# ఇరాన్ అధ్యక్షుడు ప్రయాణించిన బెల్-212 హెలికాప్టర్.. ఏ దేశం తయారు చేసిందంటే?



ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో ఆదివారం దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. కుప్పకూలిన శిథిలాలను గుర్తించినట్లు ఇరాన్ అధికారులు సోమవారం అధికారికంగా ధృవీకరించారు. రైసీ ప్రయాణించిన హెలికాప్టర్‌ను 212 అమెరికాకు చెందిన బెల్ టెక్స్‌ట్రాన్ కంపెనీ తయారు చేసింది. బెల్-212లో గరిష్ఠంగా 15 మంది వరకు ప్రయాణించవచ్చు. రెండు బ్లేడ్లతో ఉండే ఈ మధ్యశ్రేణి హెలికాప్టర్‌ను..

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో ఆదివారం దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. కుప్పకూలిన శిథిలాలను గుర్తించినట్లు ఇరాన్ అధికారులు సోమవారం అధికారికంగా ధృవీకరించారు. రైసీ ప్రయాణించిన హెలికాప్టర్‌ను 212 అమెరికాకు చెందిన బెల్ టెక్స్‌ట్రాన్ కంపెనీ తయారు చేసింది. బెల్-212లో గరిష్ఠంగా 15 మంది వరకు ప్రయాణించవచ్చు. రెండు బ్లేడ్లతో ఉండే ఈ మధ్యశ్రేణి హెలికాప్టర్‌ను పౌర,వాణిజ్య,సైనిక అవసరాలకు వినియోగించుకునేలా రూపొందించారు.బెల్ హెలికాప్టర్లను 1960 దశకం చివర్లో కెనడియన్ మిలిటరీ కోసం %ఖఎ%-1 (యుటిలిటీ హెలికాప్టర్) ఇరోక్వోయిస్‌కి అప్‌గ్రేడ్‌గా అభివృద్ధి చేసింది. ఇలా అప్‌గ్రేడ్ చేసిన కొత్త డిజైన్‌లో ఒకటికి బదులుగా రెండు టర్బోషాఫ్ట్ ఇంజన్‌లను ఉపయోగించారు. ఫలితంగా ఎక్కువ బరువును మోసుకెళ్లే సామర్థ్యం పెరిగింది. దీనిని 1971లో యునైటెడ్ స్టేట్స్, కెనడా.. ఈ రెండూ దేశాలు సైనిక అవసరాల కోసం వినియోగించడం మొదలుపెట్టాయి. ఇక బెల్ 412ను ప్రజలను రవాణా చేసేందుకు, అగ్నిమాపక సామగ్రి, సరుకు రవాణా, ఆయుధాల రవాణా వంటి పలుఅవసరాలకు అనుగుణంగా కంపెనీ తయారు చేసింది. బెల్ 212ను జపాన్ కోస్ట్ గార్డ్, థాయిలాండ్ నేషనల్ పోలీసు విభాగం వంటి పలు దేశాలు వినియోగిస్తున్నాయి. ఫ్లైట్‌గ్లోబల్ 2024 ప్రపంచ వైమానిక దళ డైరెక్టరీ ప్రకారం.. ఇరాన్ ప్రభుత్వం బెల్ 212ను ఎన్ని కార్యకలాపాలు వినియోగిస్తుందో స్పష్టంగా తెలియదు. అయితే దాని వైమానిక దళం, నౌకాదళంలో ఈ కంపెనీ హెలికాప్టర్లను మొత్తం 10 వినియోగిస్తున్నట్లు సమాచారం. 1997లో పెట్రోలియం హెలికాప్టర్స్‌కు చెంది బెల్-212 లూసియానా తీరంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది దుర్మరణం చెందారు. 2009లో కెనడాలోని న్యూఫౌండ్‌లాండ్‌లో జరిగిన ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. 2023 యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తీరంలో మరో హెలికాప్టర్ కుప్పకూలింది. ఇక తాజాగా ఆదివారం మరో హెలికాప్టర్ కుప్పకూలింది. నేటికాలంలో తయారు చేస్తున్న హెలికాప్టర్లలో అనేక భద్రతా ఫీచర్లు వస్తున్నప్పటికీ.. వాటన్నింటినీ ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రయాణికుల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంటుంది. ఒక్కోసారి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మెకానికల్ లోపాలు, వాతావరణం, శత్రువుల దాడి వల్ల కూడా ఇవి కుప్పకూలుతుంటాయి.

## ప్రధాని మోడీని కడిగిపారేసిన సిఎం స్టాలిన్ తమిళులను కించపరచడం మానుకోండి!

**- ఓట్ల కోసం ఇంత నీచానికి ఒడిగడతారా?**



**చెన్నై:** ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల ఒడిశాఎన్నికల ర్యాలీలో తమిళులను కించపరిచేలా మాట్లాడినందుకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తప్పుపట్టారు. మోడీ ఎన్నికల ప్రచారంలో మాయమైన ఒడిశాలోని జగన్నాథుని కోశాగాంర తాళం చెవులు తమిళనాడుకు వెళ్లాయన్నారు. మోడీ కావాలనే తమిళులను కించపరిచేలా ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తూర్పారబట్టారు. ఓట్ల కోసం ప్రధాని ఇంత నీచానికి ఒడిగడతారా అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ తమిళులను కించపరిచే విధానం మానుకోవాలని అన్నారు. మోడీ తమిళులపై తప్పుడు కూతలు కూసిన మరునాడే స్టాలిన్ కడిగిపడేశారు. ప్రధాని మోడీ ఒడిశా ప్రభుత్వాన్ని కూడా విమర్శిస్తూ 'నవీన్ పట్నాయక్ నేతృత్వ ప్రభుత్వంలో పురీలోని జగన్నాథుడు కూడా సురక్షితంగా లేరు, ఆరేళ్లుగా జగన్నాథుని రత్న భండార్(కోశాగారం) తాళం చెవులు కనిపించకుండా పోయాయి' అన్నారు. రత్న భండార్ తాళం చెవులపై జ్యుడీషియల్ కమిషన్ నివేదికను కూడా ఒడిశా ప్రభుత్వం తొక్కేసిందని మోడీ ఆరోపించారు. జూన్ 10 తర్వాత బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ నివేదికను బహిరంగ పరుస్తామని మోడీ అన్నారు. ఈ సందర్భంగా మోడీ జగన్నాథ స్వామి దేవాలయం కోశాగారం తాళం చెవులు తమిళనాడుకు వెళ్లాయని ఆరోపించారు. దీనిపై స్టాలిన్ ప్రధాని మోడీని ఉతికిపారేశారు. ఒడిశా, తమిళనాడు సంబంధాలను మోడీ దెబ్బతీస్తున్నారని అన్నారు. అంటే మోడీ తమిళులను దొంగలుగా చిత్రీకరించాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తమిళులపై మోడీకి అంత కసెందుకని కూడా స్టాలిన్ నిలదీశారు.

## హెచ్ఐవీ తల్లులూ పాలివ్వొచ్చు.. దశాబ్దాలనాటి నిషేధాన్ని ఎత్తివేసిన అమెరికా

**- దశాబ్దాల నాటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటన**

**- ప్రస్తుతం అందుబాటులో ఉన్న మందులు సంక్రమణకు అడ్డుకట్ట వేస్తున్నాయన్న డాక్టర్ లెసా అబౌగి - అమెరికాలో ప్రతి ఏటా బిడ్డలకు జన్మనిస్తున్న 5 వేల మంది హెచ్ఐవీ తల్లులు**

హెచ్ఐవీ తల్లులు పిల్లలకు స్తన్యమివ్వడంపై ఉన్న నిషేధాన్ని అమెరికా ఎత్తివేసింది. ఈ మేరకు అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకటించింది. హెచ్ఐవీ వెలుగు చూసిన కొత్తలో అంటే 1980లలో విధించిన నిషేధాన్ని వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించింది. హెచ్ఐవీ కలిగిన తల్లులు పాలిస్తే శిశువుల్లోకి వైరస్ జొరబడి వారిని కూడా హెచ్ఐవీ రోగులుగా మారుస్తుందన్న ఉద్దేశంతో అప్పట్లో పిల్లలకు పాలివ్వడాన్ని నిషేధించారు. అయితే, ఇప్పుడు మెరుగైన చికిత్సా విధానాలు, మందులు అందుబాటులోకి రావడంతో నిషేధాన్ని వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించింది. హెచ్ఐవీ తల్లులు మందులు వాడుతున్నంత కాలం పిల్లలకు పాలివ్వొచ్చని స్పష్టం చేసింది. వారు తీసుకుంటున్న మందులు తల్లుల ద్వారా బిడ్డకు వైరస్‌ను చేరవేసే ముప్పును ఒక శాతానికే పరిమితం చేస్తాయని, కాబట్టి వారు నిరభ్యంతరంగా పిల్లలకు పాలు పట్టవచ్చని కొలరాడో యూనివర్సిటీ లీడ్ ఆథర్, హెచ్ఐవీ నిపుణురాలు డాక్టర్ లెసా అబౌగి తెలిపారు.దశాబ్ద కాలం క్రితం హెచ్ఐవీకి విస్తృత చికిత్స, మందులు అందుబాటులోకి వచ్చాయి. అంతకుముందు మాత్రం తల్లిపాల ద్వారా 30 శాతం మంది చిన్నారులకు హెచ్ఐవీ సంక్రమించేదని డాక్టర్ లెసా తెలిపారు. ప్రస్తుతం అది ఒకశాతం లోపే ఉండడంతో చిన్నారులకు వచ్చే ప్రమాదం ఏమీ లేదని వివరించారు. 1990లలో అమెరికాలో ప్రతి సంవత్సరం 2 వేల మంది హెచ్ఐవీ బారినపడేవారని పేర్కొన్నారు. ఇప్పుడా సంఖ్య 30 కంటే తక్కువే ఉందని తెలిపారు. అమెరికాలో ప్రతి సంవత్సరం దాదాపు 5 మంది హెచ్ఐవీ మహిళలు బిడ్డలకు జన్మనిస్తున్నారు. ఎయిడ్స్‌కు దారితీసే హెచ్ఐవీని అరికట్టే మందులు ఇప్పుడు విస్తృతంగా అందుబాటులోకి రావడంతో సంక్రమణ స్థాయి గణనీయంగా తగ్గింది.

## మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ మే 31 వరకు పొడిగింపు

**- ఈ మేరకు మంగళవారం ఢిల్లీ హైకోర్టు తీర్పు**

**- ఈ నెల 14న సిబీఐ, ఈడీ, ఆప్‌నేత తరఫున వాదనలు విన్న హైకోర్టు**

**- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీశ్ సిసోడియా**

మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ హైకోర్టు ఈ నెల 31 వరకు పొడిగించింది. మద్యం కుంభకోణానికి సంబంధించి ఈడీ, సీబీఐ దాఖలు చేసిన మనీలాండరింగ్, అవినీతి కేసుల్లో ఆప్ నేత జ్యుడీషియల్ కస్టడీని మే 31 వరకు పొడిగిస్తూ ఢిల్లీ హైకోర్టు మంగళవారం తీర్పును వెల్లడించింది.మనీశ్ సిసోడియా, సీబీఐ, ఈడీ తరఫున వాదనలు విన్న హైకోర్టు మే 14న పిటిషన్లపై తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. రెండు బెయిల్ పిటిషన్లపైనా న్యాయమూర్తి స్వర్ణ కాంత శర్మ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక ఈడీ, సీబీఐ మనీశ్ సిసోడియాను బెయిల్ పై విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కాగా, సిసోడియా ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో 2023 ఫిబ్రవరి నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.



ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.

పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

### మూతపడ్డ గ్రంథాలయం

**-పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు**

**-సిబ్బంది లేక తెరుచుకోని పరిస్థితి**

**-పాఠకులు,విద్యార్థులకు ఇబ్బంది**




**తొలి అక్షరం/నర్సింహులపేట,మే21:**గ్రంథాలయాలు విజ్ఞానానికి ఖాళీ సమయంలో గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అటు అధికారులు,ఇటు ప్రజాప్రతినిధులు తరచూ ప్రసంగాలు చేస్తూనే ఉంటారు.కానీ గ్రంథాలయాలు మూతపడుతుంటే మాత్రం వాటిని తెరిపించేందుకు ఏమాత్రం ప్రయత్నాలు చేయడంలేదు.కొన్ని చోట్ల సిబ్బంది కొరత అవుతున్న గ్రంథాలయాలకు తాళం పడుతుంది.తాత్కాలిక సిబ్బందిని నియమించి గ్రంథాలయాలను పునఃప్రారంభించే అవకాశాలు ఉన్నప్పటికీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదిశగా చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది.మండల కేంద్రంలో గ్రంథాలయం సుమారు నాలుగు సంవత్సరాలు మూతపడి దాటిన కూడా గ్రంథాలయం పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు.ఈ మధ్యకాలంలో మళ్లీ ఒక నెల రోజుల క్రితం నూతన గ్రంథాలం అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రారంభించి రెండు మూడు నెలలు నడిపించారు మండల కేంద్రంలో గ్రంథాలయం మళ్లీ మూసి వేశారు.గ్రంథాలయాలకు తాళాలం వేశారు మండలంకేంద్రమైన ఉన్న శాఖాగ్రంథాలయం గత నాలుగేళ్లుగా తలుపులు తెరచుకోలేదు.మూతపడే ఉన్నాయి. వందల మంది విద్యార్థులు, పాఠకులకు గ్రంథాలయాలు దిన, వార, మాసపత్రికలతోపాటు నవలలు, ఇతర విజ్ఞాన పుస్తకాలు అందుబాటులో ఉండి విజ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా మారగా గ్రంథాలయ సంస్థ నిర్లక్ష్యం కారణంగా కొత్త సిబ్బంది నియామకం చేపట్టకపోతుండడంతో ఇక గ్రంథాలయాలపై ఆశలు వదులుకోవలసిన పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి రెగ్యులర్ సిబ్బందినో, కాంట్రాక్టు సిబ్బందినో నియమించి మూతపడిన గ్రంథాలయాలను తెరిచే బాధ్యత ఎంతైనా ఉంది.మండల కేంద్రంలో గ్రంథాలయం మళ్లీ ప్రారంభించాలని పలు సంఘాల నాయకులు విద్యార్థులు సంఘాలు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మండల కేంద్రంలో గ్రంథాలయం పై చర్యలు తీసుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నీ మళ్లీ నూతన గ్రంథాలని తెరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**-కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే21:**నిత్యం ప్రజల గొంతుకగా పోరాడిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నాడని అత్యధిక మెజారిటీతో పట్టభద్రులు గెలిపించాలని జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు.ఖమ్మం,నల్లగొండ, పట్టుభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సన్నాక సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.చావా శివరామకృష్ణ శాలువా కప్పి ఆహ్వానించారు.అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ…తీన్మార్ మల్లన్న లక్ష 25 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించబోతున్నాడని పట్టుభద్రులు తన అభిమానులు,చావా శివరామకృష్ణ (శివన్న) అభిమానులు గ్రామాలలో,వార్డులలో, మండలాలలో బ్యాలెట్ రెండు లో ఉన్న తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఒకటి వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టుభద్రులకు,పొంగులేటి అభిమానులకు,కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

### పచ్చి రొట్ట పంట జీలుగ విత్తనాల సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

**-వ్యవసాయ శాఖ దంతాలపల్లి ఎఈఓ లు శాందీప్, శిరీష**



**తొలి అక్షరం /దంతాలపల్లి,మే21:**అర్హులైన రైతులు పచ్చి రొట్ట పంట జీలుగ విత్తనాల సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలనీ వ్యవసాయ శాఖ దంతాలపల్లి ఎఈఓ లు శాందీప్,శిరీష లు అన్నారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ…దంతాలపల్లి ఆగ్రోస్ 1,2 పెద్దాముప్పారం ఆగ్రోస్ లలో సబ్సిడీ 30 కేజీల బ్యాగ్ పై రూ.1,116లు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా జీలుగ విత్తనాలని విత్తి 50 శాతం పూత సమయంలో భూమిలో కలియదున్నడం వలన నత్రజని 37 శాతం,భాస్వరం 53శాతం,పోటాషియం 22శాతం ప్రధాన పంటలకు అందుతుందన్నారు.జీలుగ పంటను కలియ దున్నడం వలన 50 కేజీ యూరియా,25 కేజీ ల డిఎపి పై పాటు వినియోగన్ని తగ్గించడం తో పాటు భూసరం పెరుగుతుందన్నారు.నేల సహజ మిత్రులయినటువంటి వానపములు వృద్ధి చెందుతాయనీ పేర్కొన్నారు.

నేల ఆరోగ్యానికి ముఖ్యమైనటువంటి సేంద్రియ కర్బణం పెరుగుతుందన్నారు.కావున వరి పంట పండించే రైతులు తప్పనిసరిగా ఎకరానికి 15 కేజీ ల జీలుగ విత్తనాలను వేదజల్లి అధిక దిగుబడి ని పొందలనీ ఆకాంక్షించారు.

### తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**-యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యేడి పృధ్వి గౌడ్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే21:**ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యేడి పృథ్వి గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.తీన్మార్ మల్లన్న అంటేనే పేదవాడు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు.ఎన్నో అవంతరాలు అడ్డంకులు ఎదురైన ప్రజల పక్షాన నిలబడి పోరాడగల నాయకుడు అన్నారు.తీన్మార్ మల్లన్న చట్టసభల్లో అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లో పట్టబద్రులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తాడని పేర్కొన్నారు.జరగబోయే ఉప ఎన్నికల్లో మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పాఠశాలల పునః ప్రారంభం లోగా పనులు పూర్తి చేయాలి

**పాఠశాలల పునః ప్రారంభం లోగా పనులు పూర్తి చేయాలి**
**-కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే21:**నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పాఠశాలల పునః ప్రారంభం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.నిర్మల్ లోని స్థానిక ఎన్టిఆర్ స్టేడియం సమీపంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో చేపట్టిన పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి బడుల పునః ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్,త్రాగునీరు,మరుగుదొడ్లకు నీటి సరఫరా, స్లాబ్,ప్రహరీ గోడల నిర్మాణం,మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.మహిళా సంఘాలు, విద్యాశాఖ అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం సోఫీనగర్ లోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తుల పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని 52,264 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టిస్కో ద్వారా ఒక జత ఏకరూప దుస్తుల వస్త్రం దాదాపు 1,12,600 మీటర్లు జిల్లా కేంద్రానికి చేరిందని తెలిపారు.మండలాల వారీగా ఏకరూప దుస్తుల వస్త్రాన్ని అందించడం జరుగుతుందన్నారు. మండల, నోడల్ అధికారులు,ఏపీఎంల ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల గ్రూపుల ద్వారా జూన్ 5వ తేదీ లోపు విద్యార్థులందరికీ ఒక జత ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డిఇఓ డాక్టర్ రవీందర్ రెడ్డి,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**-అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**
**-ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యం**
**-చదువుకున్న మేధావులు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారు.**
**-కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నాడు**
**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే21:**స్థానిక మండల కేంద్రంలో దాశరథి సెంటర్ ప్రాంగణంలో మాజీ ప్రధానమంత్రి రాహుల్ గాంధీ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ పాల్గొన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు తదేమని చదువుకున్న మేధావులు అంతా కాంగ్రెస్ పార్టీ వైపు తీన్మార్ మల్లన్న వైపు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మండలంలో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని డబల్ ఇంజన్ సర్కార్తో సంక్షేమ పథకాలు అందిస్తామని రాహుల్ గాంధీ ప్రధాని అవుతున్నాడని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుధగని నగేష్ గౌడ్,వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,మండల కేంద్రంలో సీనియర్ నాయకులు బిక్కు నాయక్,పట్ల కిరణ్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్,గంగరబోయిన శ్రీనివాస్,గాడి పెల్లి అనిల్, దాసరి శ్రీను,ఉప్పలయ్య,మాజీ సర్పంచ్ వెంకన్న,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మోహన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లెల్లో మొదలైన కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలు?

**-సమరం మొదలు కాకముందే**
**కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు**
**-పాత నాయకులకు అవమానం**
**-కొత్త నాయకులకు స్వాహాన్ని ఇస్తున్నారని పార్టీ కార్యకర్తలు గుసగుస**



**తొలి అక్షరం /ఇనుగుర్తి,మే21:**ఇనుగుర్తి మండలాల్లోని గ్రామాలలో గ్రామ ప్రథమ పౌరుల సమరం మొదలు కాకముందే పల్లెల్లో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి.పాత నాయకులకు పలు పార్టీల నుండి పలు హామీలతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులకు మధ్య వర్గ విభేదాలతో పల్లెలు భగ్గుమంటున్నాయి.ప్రతి గ్రామంలో గ్రామ ప్రథమ పౌరుల స్థానం కల్పిస్తారని అధిష్టాన హామీలతో పార్టీలో చేరామని మనకు సర్పంచ్ సీటు రావడం ఖాయమని నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు వర్గ రాజకీయాలు చేయడంతో పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. పల్లెల్లో ఇలాంటి రాజకీయాలు నడుస్తున్న అధిష్టానం పట్టించుకోకపోవడంతో కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గ్రామాలలో గ్రూప్ రాజకీయాలతో యువత కూడా పక్కదారి పట్టే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించి గ్రూపు రాజకీయా లు అంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.ఇనుగుర్తి మండలంలో కాంగ్రెస్ అధిష్టానం రాబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికలలో పాత నాయకులకు పట్టం కట్టబెట్టి నా లేక కొత్త నాయకులకే కట్టబెట్టేనా అనే సముచిత ఆలోచనలో 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి కష్టపడ్డ పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరుత్సాహ స్థితిలో సముచిత ఆలోచనలలో పడుతున్నారని పార్టీలో గుసగుస.

## ఉన్నత విద్యావంతుడు రాకేష్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలి

**-మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,మే21:**ఉన్నత విద్యావంతుడు రాకేష్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.తొర్రూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ…రైతులు ఎంతైనా వడ్లు పండించుకోండి 500 రూపాయలు బోనస్ ఇచ్చి కొనే బాధ్యత నాది అని సరిగ్గా నెల రోజుల క్రితం ఏప్రిల్ 21న నిజామాబాద్ సభలో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి కానీ నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ తర్వాత సన్న వడ్లు పండించిన వారికి మాత్రమే రూ. 500 బోనస్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనతో అగమ్యోగోచరంగ మారిన రైతుల పరిస్థితితెలంగాణలో 90 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు మాత్రమే సాగు చేస్తారు కేవలం 10 శాతం మంది రైతులు మాత్రం వారి కుటుంబ అవసరాల కోసం మిగిలింది అమ్ముకునే వారు ఉన్నారు.అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణలో అధిక శాతం దొడ్డు వండ్లే పండుతాయి దొడ్డు వడ్లకు మద్దతు ధర ఇవ్వాలని నేడు అధికారం లోకి రాగానే కేవలం సన్నబడ్లకు మాత్రమే మద్దతు ధర ఇస్తామని అనడం వారి బోగస్ మాటలకు నిదర్శనం అని ఎద్దేవ చేశారు అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు మీద పెద్ద ఎత్తున అసత్య ప్రచారాలతో అధికారంలోకి రాగానే నిపుణుల పర్యవేక్షణలో రిపేరు చేస్తున్నామని ఇప్పుడు అనడం వారి మోసపూరిత మాటలకు ఉదాహరణ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతుక నేను అని మాయమాటలు చెప్పి బ్లాక్మెయిల్ దందాలకు తెరలేపి డబ్బులు వసూలు చేసిన తీన్మార్ మల్లన్న ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తమ యొక్క విలువైన ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.ఉన్నత విద్యావంతుడిగా సమాజ సేవకై రాజకీయాల్లోకి వచ్చిన ఒక విజనరీ నాయకుడు రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి చట్టసభలలో నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పనిచేసే నాయకుడికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి మెట్టు శ్రీనివాస్, సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,ఎంపీపీ అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,సెక్రటరీ కుర్ర శ్రీనివాస్, నాయకులు వెంకట్ రెడ్డి,మహంకాళి భూపతి, తూర్పాటి రవి తదితరులు పాల్గొన్నారు.

### దివంగత మాజీ ప్రధానిరాజీవ్ గాంధీ వర్ధంతి

**-ఇనుగుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే21:**దివంగర స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాం వర్ధంతి మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఇనుగుర్తి పార్టీ కార్యాలయంలో లో ఘనంగా నిర్వహించారు.నవభారత నిర్మాత భారతరత్న రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఉగ్రవాదులకు భయపడని,మడమ తిప్పని ధైర్యాన్ని,దేశానికి చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్,గంజి రాజేందర్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు,కొట్టం మహేందర్ రెడ్డి,చిన్నాల కట్టయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



**తొలి అక్షరం/గణపురం,మే21:**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాలను భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్ కుమారుడు బుర్ర వినోద్ గౌడ్ మంగళవారం ఆలయానికి దాన బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన శ్రీనివాస్ గౌడ్,వినోద్ గౌడ్ లకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.
ఈ కార్యక్రమంలో యాంసాని రాజు,హనుమాన్ మాల ధారణ,భక్తులు పాల్గొన్నారు.

### సీఎంను కలిసిన పర్వతగిరి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్




**తొలి అక్షరం/పర్వతగిరి,మే21:**మాదాపూర్ హైదరాబాద్ హోటల్లో టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతో ఏర్పాటుచేసిన మీటింగ్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పర్వతగిరి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ….దానాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైనది అని అన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలనీ సిఎం పిలుపునిచ్చారు.

# తీన్మార్ మల్లన్ననూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్**

**ఎంపీటీసీ అనురాధ**



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే21:**యువత కు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్నమానుకోట జిల్లా పట్టభద్రుల ఉప ఎన్నికల అధిక మెజార్టీ గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు జి నూకల రమేష్. ఎంపిటిసి అనురాధ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ..ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజాసంక్షేమం కోసం ప్రజల తరఫున మాట్లాడిన వ్యక్తి అని గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తిని మనం శాసనమండలికి పంపించినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అదేవిధంగా మానుకోట జిల్లా పట్టబద్రుల ఉప ఎన్నిక ప్రజల పక్షాన ముఖ్యంగా గ్రాడ్యుయేట్స్ తరఫున నిరుద్యోగుల సమస్యలపై పోరాడే మనిషి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన తట్టుకొని నిలబడి ప్రజల కొరకు ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని ఎంతోమంది పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన స్వంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలబడిన వ్యక్తి ని మనం ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే పట్టభద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని అంతేగాక దేశం లేనే ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని ఒక గొప్ప నిస్వార్ధ చారిత్రాత్మక నిర్ణయం తనకు ఉన్నటువంటి 2 కోట్ల ఆస్తిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించి తన పదవి మీద తానే రైట్ టూ రి కాల్ ని పెట్టుకొని ఒక కొత్త రాజకీయ ఒరవడికి తెరలేపిన ఒక అవినీతి రహిత రాజకీయ ఉద్యమ కారుడు అయిన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గేలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు,బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడమే కాకుండా వచ్చే భావితరాల రాజకీయాలకు బాట వేసే నాయకున్ని మనము గెలిపించుకున్నట్టు ఉంటుంది అని కోరారు. ఇలాంటి నిస్వార్థమైన వ్యక్తి డబ్బు పై ఎలాంటి వ్యామోహం లేని వాడిని గ్రాడ్యుయేట్స్ సోదరలు వారి మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# శాస్త్ర సాంకేతిక రంగ పితామహుడు రాజీవ్ గాంధీ

**-రాజీవ్ ను కొనియాడిన కాంగ్రెస్ నేతలు**

**-బారత్ రాజీవ్ కు రూణ పడివుంటుంది**

**-వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,మే21:**శాస్త్ర సాంకేతిక రంగా పితామహుడు రాజీవ్ గాంధీ అని బారత్ రుణపడి వుంటుందని వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,కాంగ్రెస్ నేతలు కొనియాడారు.మంగళ వారం స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు మండల నెల్లికుదురు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ మాట్లాడుతూ...భారత ప్రధానిగా చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని స్మరించుకోవడం వారి ఆశయాలను సాధించే దిశగా కాంగ్రెస్ కార్యకర్తలు నడుం బిగించాలని సాంకేతిక రంగంలో వారి ఆయాంలో చేసిన సంస్కరణలు ఇప్పుడు వాడుతున్న మొబైల్స్ కంప్యూటర్స్ లాప్టాప్ లు వారు సాధించిన ఘనత పేద కుటుంబాలకు చాలా విప్లవాత్మక మార్పులు తీసుకురావడం రాజీవ్ ఆయంలో జరిగిందన్నారు. రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు నైనాల ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేన్నపబోయిన శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోగుల అశోక్,మాజీ సర్పంచ్ మల్లేశం,కొప్పు శీను,దాసరి ప్రకాష్,భాస్కర్ నాయక్,బండారి మల్లయ్య,దేవేందర్ నాయక్,సురేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశంలో పాల్గొన్న కెటీఆర్





**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే21:** వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ప్రతి పట్టభద్రుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కోరారు.మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం,ఎస్వ్ గార్డెన్స్ నందు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై,మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పట్టభద్రులు, విద్యార్థి నాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెటీఆర్ మాట్లాడుతూ....పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.పోరాటాల పురిటిగడ్డ ఓరుగల్లు జిల్లాకు చెందిన ఉన్నత విద్యావంతుడు,మేధావి రాకేశ్‌రెడ్డికి విద్యార్థులు, మేధావులు,ఉద్యోగులు,న్యాయవాదులు,అన్ని సంఘాల మద్దతు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నాగర్ కర్నూల్,నల్లగొండ ఎంపి అభ్యర్థులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,కంచర్ల కృష్ణా రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్,తిప్పన విజయసింహ రెడ్డి,ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకలు ఇంతియాజ్ ఇషాక్,డీసీఎంస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి,యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ,మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి లు నూకల సరళ హనుమంతు రెడ్డి,ధానవత్ బాలాజీ నాయక్, రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి,నాగార్జున చారి,యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,మోషీన్ అలీ,యూసుఫ్,మట్టపల్లి సైదులు యాదవ్,కరుణాకర్ రెడ్డి,బాబయ్య,వీరకోటి రెడ్డి,సంపత్,రంగా రెడ్డి,హాతీరాం,చోవగని బిక్షం గౌడ్,ఇలియాస్,కట్టా మల్లేష్ గౌడ్,సైదులు రెడ్డి, భీమ్లు, మొండికత్తి లింగయ్య,కుర్ర చైతన్య, సాధినేని స్రవంతి శ్రీనివాస రావు,పెండ్యాల పద్మ,సెహనాజ్ బేగం, అయోధ్య,దారగాని వెంకటేశ్వర్లు,కుర్ర శ్రీను, మారెడ్డి,నవీన్ రెడ్డి,పునాటి లక్ష్మీ నారాయణ,కునాల కృష్ణ,వింజం శ్రీధర్,కోటేశ్వర రావు,పశ్య శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ నాయక్,కరీం,రవి నాయక్,శ్యామ్ సుందర రెడ్డి,శ్రీధర్ రెడ్డి,రమా,జానకి రెడ్డి,సంతోష్ రెడ్డి, దుర్గా ప్రసాద్,మిరియాల మధుసూదన్,రమణ, మహేష్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే21:** మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ 1986 లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే ప్రయత్నం చేస్తూ జవహర్ నవోదయా విద్యాలయాలను స్థాపించిన గొప్ప నాయకులు వారు. దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారు.అలాగే సూపర్ కంప్యూటర్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన నాయకత్వం వారిది.వారిని స్మరించు కుంటూ వారి బాటలో ప్రతిఒక్కరం నడుస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కౌన్సిలర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇంచార్జీలు,ఎన్ఎస్యు ఐ నాయకులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ ధాన్యానికి కూడా బోనస్ చెల్లించాలి

**-బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే21:**
రైతులకు సన్న వడ్లతో పాటు సాధారణ వడ్లకు కూడా రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో దిలావర్ పూర్ లో మంగళవారం నిరసన తెలిపారు.రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా సమన్వయ కర్త కొరిపల్లి రాంకిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనలో భాగంగా ధాన్యం కళ్ళాల వద్ద నిరసనలు చేపట్టారు.కళ్ళలా వద్ద రైతులు, ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని అధోగతి పాలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు.రైతన్నలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఓ మాట, ముగిశాక మరో మాట చెబుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను, రైతాంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు లేక రైతులు నిత్యం పడరాని పాట్లు పడుతున్నారని పేర్కొన్నారు.రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారుగొండ రాము, జడ్పీ కోఆప్షన్ సభ్యులు డా.యు.సుభాష్ రావు,చిన్నారెడ్డి,మహమ్మద్ నజీరొద్దిన్,సుధాన్, గంగారెడ్డి,సాయిరెడ్డి,కృష్ణ రెడ్డి,చంద్రశేఖర్ గౌడ్, సురేష్,అన్వర్,లక్ష్మణ చారి,నేల్ల అనిల్ తదితరులున్నారు.

# దిలావర్ పూర్ డబుల్ ఇళ్ల వ్యవహారంలో నిరసనలు

**-మంజూరు కాకున్నా నివాసం ఉంటున్న వారిని**

**ఖాళీ చేయించిన అధికారులు**

**-నివాసం ఉన్నవారు నిరసనలు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,మే21:**నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ లో డబుల్ బెడ్ రూం ఇళ్ల వ్యవహారంలో మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల కోసం నిర్మించిన 32 ఇందిరమ్మ ఇళ్ళను కొందరు ఎలాంటి అధికారిక ఆదేశాలు లేకుండానే ఆక్రమించుకుని నివాసం ఉంటున్నారు.ఈ మేరకు కొందరు వ్యక్తులు జిల్లా కలెక్టర్ కు, స్థానిక ఎంఆర్ఓ కు,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ ఇళ్ళల్లో ఉంటున్నవారిని వెంటనే ఖాళీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.దీంతో మంగళవారం స్థానిక ఎంఆర్ఓ పోలీస్ బలగాలతో డబుల్ ఇళ్ల వద్దకు చేరుకొని అక్రమంగా ఇళ్లను ఆక్రమించుకొని ఉంటున్నవారు వెంటనే ఖాళీ చేయాలని సూచించారు.వారు పట్టించుకోకుండా అధికారులతో ఘర్షణలకు దిగారు. అధికారులు బాధితుల మధ్య సుమారు గంటన్నర పాటు వాదోపవాదాలు జరిగాయి.అనంతరం పోలీస్ బలగాలతో ఎంఆర్ఓ ఇండ్ల నుండి ఖాళీ చేయించేందుకు యత్నించటంతో నిరసనకు దిగారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో 32 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలకు పునాదులు వేశారు.నిర్మాణ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయి.పూర్తయిన 32 ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపిక తరుణంలోనే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.దీంతో ఇళ్ల పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది.దిలావర్ పూర్ మండల కేంద్రంలో ఇళ్లు లేని 75కు పైగా కుటుంబాలు ఉన్నాయి.ఐతే కేవలం 32 ఇండ్ల నిర్మాణాలు చేపట్టడంతో ఇండ్ల పంపిణీ స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులకు తలనెప్పిగా మారింది.

## పట్టభద్రుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దాం

**-నిరుద్యోగుల గోడును మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెబుదాం**

**-ఇనుగుర్తి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేత మల్ల చంద్రయ్య**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే21:**నిరుద్యోగుల కోసం పాలకులను ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని బిఆర్ఎస్ ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య అన్నారు.ఉద్యోగ, నిరుద్యోగుల కోసం ప్రశ్నిస్తా అని గొప్పలు చెప్పిన తీన్మార్ మల్లన్న అధికార దాహంతో ఎన్నికల భరిలో ఉన్నాడని అన్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్ తదితర అంశాలు మరిచినరాని ఆరోపించారు.పట్టభద్రుల కోసం అలోచించని ప్రభుత్వం పై ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని కోరారు.ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఏనుగుల రాకేష్ రెడ్డి చట్టసభల్లో పట్టా భద్రుల సమస్యల పరిస్కారం కోసం పోరాటం, చేస్తాడని అన్నారు.పట్టభద్రులు బ్యాలెట్ 3వ సీరియల్ నెంబర్ లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## తీన్మార్ మల్లన్న ను గెలిపీంచుకుందాం

**-యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే21:**ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల నిరుద్యోగులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిన్మార్ మల్లన్న ను గెలిపీంచుకుందామనీ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని వివిసి రెడ్డి కన్వేన్షల్ హాల్ లో జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న ను కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం తనను అన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టిన తీన్మార్ మల్లన్న నిరుద్యోగుల,పేద ప్రజల పక్షాన నిరంతరంగా పోరాడారనీ గుర్తుచేశారు.నిరుద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసీ గెలిపించాలనీ కోరారు.

## తాగునీటి సమస్య పై నడుం బిగించిన రాజారం యువత

**-పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించి త్రాగునీటి సమస్యకు పరిష్కారం**

**-స్వంత ఖర్చులతో మోటారు కొనుగోలు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే21:**పాలేరు నియోజకవర్గం రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి విలాఖలో తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో గత రెండు నెలలుగా మూడు మోటార్లు పూర్తిగా చెడిపోయి తాగునీటికి జనం ఇబ్బంది పడుతున్నారు.రెండు రోజుల క్రితం గ్రామపెద్దలు రెండు మోటార్లు స్వంత నిధులతో ఏర్పాటు చేయగా సామ వారి బజార్లో సుమారుగా 100 కుటుంబాలు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న విషయం పత్రికల్లో చూసి గ్రామ యువకులు బాణాల వెంకట్ రెడ్డి,కొప్పుల ఉపేందర్ రెడ్డి,రంగాపురం బాలకృష్ణ గౌడ్,పేర్ల గణేష్,పేర్ల నాగయ్య,కందాళ క్రాంతికుమార్ తదితరులు ముందుకు వచ్చి చందాలు వేసి మంగళవారం కొత్త మోటార్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామపెద్దలు సామబజార్ ప్రజలు యువతను అభినందించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,మే21:**తొర్రూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సి రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జింగు సురేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,నాయకులు పెదగాని సోమయ్య,కాదండి అచ్చిరెడ్డి,దొంగరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి మిత్రుల చేయూత



**తొలి అక్షరం/గణపురం,మే21:**గణపురం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2006 ఎస్ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన కోడూరు ఓవెన్ కుమార్ గుర్రంపేట గ్రామస్తుడు పది రోజుల క్రితం మృతి చెందాడు.వారి బాల్య మిత్రులు ఓవెన్ కుమార్ కుటుంబానికి అండగా నిలిచారు.తమ వంతు సహాయంగా వారికి రూ.70 వేల రూపాయలు పొదుపు చేసి ఫిక్స్ డిపాజిట్ ను వారి భార్య, కుమారుడికి అందించారు.

## పర్వతగిరి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరం/పర్వతగిరి,మే21:**ఆధునిక భారత దేశ సృష్టికర్త, భారత రత్న, ఐటి రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన పితామహుడు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాల్లర్పించారు.

ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ...భారత దేశానికి 7వ ప్రధాన మంత్రిగా అతి చిన్ని వయస్సు లోనే రాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవలందించారని దేశం కోసం తమ కుటుంబం మొత్తం ప్రాణ త్యాగం చేసారని మరొక సారి గుర్తు చేశారు.అనేక అసాంఘిక శక్తులు,దేశ విచ్ఛిన్నానికి మతం,కులం ప్రాంతం పేరుతో ఇబ్బందులు కలిగించే పరిస్థితుల్లో రాజీవ్ గాంధీ దేశ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించారు.వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత నవభారత నిర్మాణంలో తోడ్పడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి కుమారస్వామి,బొట్ల కనకరాజు, జిల్లా కనకయ్య,బొట్ల వెంకన్న,వంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలను గుర్తించి'కార్గిల్ రాంబాబు'కు టీటీఏ ఆహ్వానం

### -సేవా కార్యక్రమాలను మెచ్చిన అమెరికన్ అసోసియేషన్

### -24న వాషింగ్ టన్ లో టీటీఏ మహాసభలు

### -హాజరుకానున్న గాదె రాంబాబు



**తొలి అక్షరం/మానుకోట,మే21:**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు,కార్గిల్ సెంటర్ వ్యవస్థపక అధ్యక్షుడు గాదె రాంబాబుకు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ తరపున మహాసభలకు హాజరవ్వాల్సిందిగా గౌరవ ఆహ్వానం పంపించింది.వాషింగ్ టన్ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ సెంటర్లో అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల ఆధ్వర్యంలో మే 24 నుంచి 26 వరకు అగ్రరాజ్యంలో నిర్వహిస్తున్న మహాసభలకు ఆయన హాజరు కానున్నారు.తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ప్రముఖ జాతీయ స్వచ్ఛంద సంస్థ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో,నివసిస్తున్న తెలుగు సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమెరిక,పలు దేశాల్లో ఈ సంస్థ సమాజ సేవ,అమెరికాలో తెలుగు వారి పరిరక్షణ సంస్కృతి సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన గాదె రాంబాబు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి వాషింగ్ టన్ లో ఈ నెల 24 నుంచి 26 వతేదీ వరకు జరిగే ఈ మహాసభలకు హాజరవ్వాల్సిందిగా ఆహ్వానం పంపించింది.అమెరిక న్ దేశాల్లో అతిపెద్ద సంస్థ అయిన టీటీఏ ద్వైవార్షిక సమావేశానికి పలు దేశాల నుంచి ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు,సామాజిక కార్యకర్తలు,కళాకారులు,హాజరుకానున్న ఈ సభ నుంచి ఆహ్వానం అందటం సంతోషంగా ఉందని,తాను చేసిన సేవలను గుర్తించి ప్రపంచంలోనే పేరు గాంచిన సంస్థ గౌరవంగా పిలువటం తనకు గర్వించదగ్గ విషయమని గాదె రాంబాబు అన్నారు.ఈ అకాడెమియా ఉత్తర అమెరికా,భారతదేశం అంతటా చాలా మంది తెలుగు ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాంబాబు సంస్థ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలి--బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే21:**ఈనెల 27వ తేదీన జరగబోయే నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ బత్తిని జగదీశ్వర్ అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే తీన్మార్ మల్లన్న కేవలం తన స్వార్థం కోసమే గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారే కానీ అదే ప్రశ్నించే గొంతుక మరి కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి వచ్చి దాదాపు 5 నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీల్లో సరిగ్గా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయకపోయినా ఒక మాట కూడా అనకపోవడం సిగ్గుచేటని అన్నారు.తను కేవలం పదవి డబ్బుల కోసమే బిఆర్ఎస్ పార్టీని బధనం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే వారికి బానిసలా మారారని మల్లన్న తీరని చూస్తే అర్థమవుతుందని అన్నారు.అందువల్ల కేవలం చదువుకున్న మేధావులు కి మాత్రమే రాజ్యాంగం ఈ ఓటు హక్కు ను కల్పించింది కాబట్టి పట్టుబద్దులు అందరి లో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అదేవిధంగా తీన్మార్ మల్లన్న ఓడించి ఈ ఎన్నిక ద్వారా ఆయనకు బుద్ధి చెప్పాలని పట్టుబంధులను కోరారు.

## ఘనంగా రాజీవ్ వర్ధంతి వేడుకలు

**తొలి అక్షరం/నెల్లికుదురు,మే21:**నెల్లికుదురు మండల కేంద్రం లో గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అధ్యక్షుని ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా రాజీవ్ వర్ధంతి నిర్వహించారు.మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...సాంకేతిక రంగంలో వారి అయాంలో చేసిన సంస్కరణలు ఇప్పుడు వాడుతున్న మొబైల్స్ కంప్యూటర్స్ లాప్టాప్ లు వారు సాధించిన ఘనత పేద కుటుంబాలకు చాలా విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీపాల్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ దండేపల్లి సైదులు,అనంతరెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రణయ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జెల్ల యాకయ్య,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల సాగర్,కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు జగ్జీవన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్ట యాకూబ్ రెడ్డి,బెల్లి నరసయ్య,అనిల్,వెంకటేష్, యాకన్న,బండపల్లి కృష్ణపిట్టల మురళి,జనార్ధన్, మౌలానా,వర్రె అశోక్,యాకూబ్,వీరేంకులు దొంతుల శ్రీకాంత్,కడారి ఐలయ్య,పెరుమాళ్ళ సమరం తదితరులు పాల్గోన్నారు.

# దేశంలో సాంకేతిక విప్లవం రాజీవ్ గాంధీ చలవే

### -కాంగ్రెస్ ఆధ్వర్యంలో

### రాజీవ్ కు వర్ధంతి నివాళులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే21:**మన దేశాన్ని సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో ముందుకు తీసుకెళ్లిన ఘనత దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ కే దక్కుతుందని పలువురు వక్తలు కొనియాడారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ డీసీసీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు కొనియాడారు.దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్ళేందుకు రాజీవ్ గాంధీ చేసిన ప్రయత్నాలు సఫలకృతమయ్యాయని అన్నారు. రాజీవ్ గాంధీ కృషి ఫలితంగానే దేశం సాంకేతిక, విద్య, వైజ్ఞానిక రంగాలలో వేగంగా దూసుకెళుతోందని అన్నారు. దేశాభివృద్ధి గ్రామాల్లో ఉందన్న విషయం గుర్తించి గ్రామ పంచాయితీల



బలోపేతం కోసం జవహర్ రోజ్ గార్ యోజన,పంచాయితీలకు నేరుగా నిధుల మంజూరు చేపట్టారన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ పూర్వీకులు త్యాగాలు చేశారన్న విషయాన్ని సమాజం గుర్తించాలన్నారు.యువతకు సముచిత ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువ మొత్తంలో కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండి ఆయన పాలన కాలాన్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్,నిర్మల్ జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,సయ్యద్ అర్జుమంద్,కాంగ్రెస్ పార్టీ నిర్మల్ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను,కొట్టే శేఖర్, నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి,టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు ఎంబడి రాకేష్,మున్సిపల్ కౌన్సిలర్లు మొహమ్మద్ అన్వర్ పాష,అబ్దుల్ మతిన్,శేఖ్ సయిద్, గంగయ్య,భూరాజ్,ఆరే చిరంజీవి తదితరులు ఉన్నారు.

# నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి--కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే21:**వర్షాకాలం మొదలు కానున్నందున ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోళ్ల పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 31 లోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు త్రాగునీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని, వర్షాల వల్ల ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతుల వారీగా కొనుగోళ్లు, సాగు విస్తీర్ణం, ధాన్యం వివరాలను నిర్వాహకులు ప్రతి రోజూ ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం కేంద్రాల వారీగా కొనుగోళ్లు, ట్యాబ్ ఎంట్రీ తదితర అంశాల పై కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఎస్వో శ్రీకళ, జిల్లా




వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, డీసీవో నర్సయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ స్థానే టీజీ గా మార్చేలా చర్యలు

### -కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే21:** టీఎస్ స్థానంలో టీజీగా మారుస్తూ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, ఏజెన్సీలు తమ పేర్లలో టీఎస్ ను టీజీగా మార్చాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టర్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టీజీతో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని



ఆయన సూచించారు.లెటర్ హెడ్లు, రిపోర్టులు,నోటిఫికేషన్లు,అధికారిక వెబ్సైట్లు,ఆన్లైన్ వేదికలు,పాలసీ పేపర్లు,జీవోలు,ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆయన ఆదేశించారు.శాఖల ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర,ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని ఆయన సూచించారు.ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని కోరారు.ఆ నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

## పరసరాలను శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్ పబ్బా హైమవతి ఏళ్ల గౌడ్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే21:**రాష్ట్ర ఎక్సైజ్ సాంస్కృతిక శాఖమాత్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ కౌన్సిలర్ పబ్బా హైమవతి ఏళ్ల గౌడ్ 12వ వార్డ్ లో కంప చెట్ల ను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాములు, తేళ్ళు రాకుండా చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బ ఎల్లగౌడ్, కురుమూర్తి,గోవుల రాజు,గోవుల శివుడు,గోవుల భాష, గోవుల కురుమూర్తి,గోవుల రాము,మధు,కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## పాండవులు నిర్మించిన అసంపూర్ణ శివాలయం.. ప్రపంచంలోనే అతి పెద్ద శివలింగం ఎక్కడంటే..

భోజ్‌పూర్ లోని ఈ శివాలయాన్ని 1010 %ూణ% నుంచి 1055 %ూణ% మధ్యకాలంలో పర్మార్ రాజవంశానికి చెందిన ప్రసిద్ధ భోజ రాజు నిర్మించాడు. ఈ ఆలయాన్ని అసంపూర్ణ దేవాలయం అని కూడా అంటారు. భోజేశ్వరాలయం అసంపూర్ణతకు సంబంధించి ఒక పౌరాణిక కథనం ఉంది. కథ ప్రకారం ద్వాపర యుగంలో పాండవులు వనవాసం చేస్తున్న సమయంలో కొంతకాలం ఇక్కడ ఉన్నారు. పాండవులు తమ తల్లి కుంతీదేవి పూజించేందుకు ఈ ఆలయాన్ని నిర్మించారు.భారతదేశంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. ఈ ఆలయాలకు సంబంధించిన పురాణ కథలు చాలా ఆసక్తికరంగా ఆశ్చర్యకరంగా ఉంటాయి. అలాంటి దేవాలయం మధ్యప్రదేశ్‌లోని భోజ్‌పూర్‌లో ఉంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన భోజేశ్వర మహాదేవ ఆలయం ఉంది. శ్రావణ మాసంలో ప్రతిరోజు ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పురాతన శివాలయంలో శ్రావణ మాసమంతా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయితే కొన్ని కారణాల వల్ల ఈ ఆలయ నిర్మాణం నేటికీ పూర్తి కాలేదు.భోజేశ్వరాలయం ఎందుకు అసంపూర్తిగా ఉంది? భోజ్‌పూర్ లోని ఈ శివాలయాన్ని 1010 %ూణ% నుంచి 1055 %ూణ% మధ్యకాలంలో పర్మార్ రాజవంశానికి చెందిన ప్రసిద్ధ భోజ రాజు నిర్మించాడు. ఈ ఆలయాన్ని అసంపూర్ణ దేవాలయం అని కూడా అంటారు. భోజేశ్వరాలయం అసంపూర్ణతకు సంబంధించి ఒక పౌరాణిక కథనం ఉంది. కథ ప్రకారం ద్వాపర యుగంలో పాండవులు వనవాసం చేస్తున్న సమయంలో కొంతకాలం ఇక్కడ ఉన్నారు. పాండవులు తమ తల్లి కుంతీదేవి పూజించేందుకు ఈ ఆలయాన్ని నిర్మించారు.ఈ ఆలయం పూర్తికాకపోవడానికి కారణం కూడా ఈ ఆలయ నిర్మాణాన్ని ఒకే రోజులో అంటే సూర్యోదయ సమయానికి పూర్తి చేయాల్సి ఉందని.. అయితే పాండవులు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారని అందుకే ఈ భోజేశ్వరాలయ నిర్మాణంలో సగంలోనే ఆగిపోయిందని పౌరాణిక కథనం. నాటి నుంచి ఈ ఆలయం నేటికీ అసంపూర్ణంగా ఉండిపోయింది.ప్రపంచంలోనే అతి పెద్ద శివలింగం ఈ ఆలయం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శివలింగంగా ప్రసిద్ధి చెందింది. ఒకే రాతితో తయారు చేయబడిన ఈ శివలింగం ఎత్తు 2.3 మీటర్లు, చుట్టుకొలత 5.4 మీటర్లు.. శివ లింగం పావన వంటంతో సహా మొత్తం ఎత్తు 12 మీటర్లు.దేవాలయం గొప్ప వాస్తుశిల్పం ఈ ఆలయం అసంపూర్తిగా ఉంది

## చార్‌ధామ్ యాత్ర ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఎదురుచూస్తున్న భక్తులకు అలెర్ట్..



ఉత్తరాఖండ్: నాలుగు ధామ్‌లలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ మే 31 వరకు మూసివేయనున్నామని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్పష్టం చేశారు. దీంతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న యాత్రికులు మాత్రమే ప్రస్తుతం యాత్రకు వెళ్లగలరు. ఇటువంటి పరిస్థితిలో ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న భక్తులు తమ రిజిస్ట్రేషన్ కోసం తదుపరి ప్రభుత్వ ఉత్తర్వుల వరకు వేచి ఉండవలసి ఉంటుంది.హిందువులు ఎంతగానో ఎదురుచూసే చార్ ధామ్ కేదార్నాథ్ ఆలయ తలుపు తెరచుకోవడంతో ప్రారంభమైంది. ఉత్తరాఖండ్‌లోని చార్ ధామ్ యాత్రకు దేశ నలుమూలల నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా భక్తులు వస్తున్నారు. ఊహించిన దానికంటే యాత్రలో భారీ సంఖ్యలో భక్తులు యాత్రకు పోటెత్తుతున్నారు. దీంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మే 31 వరకు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం నిషేధించింది. చార్ ధామ్ యాత్ర కోసం హరిద్వార్, డెహ్రాడూన్‌లలో రవాణా శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి. గత కొన్ని రోజులుగా ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.నాలుగు ధామ్‌లలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ మే 31 వరకు మూసివేయనున్నామని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్పష్టం చేశారు. దీంతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న యాత్రికులు మాత్రమే ప్రస్తుతం యాత్రకు వెళ్లగలరు. ఇటువంటి పరిస్థితిలో ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న భక్తులు తమ రిజిస్ట్రేషన్ కోసం తదుపరి ప్రభుత్వ ఉత్తర్వుల వరకు వేచి ఉండవలసి ఉంటుంది.మరో పదిరోజుల పాటు రిజిస్ట్రేషన్ కోసం వేచిచూడాలి డెహ్రాడూన్, హరిద్వార్ జిల్లాల్లో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ క్యాంపులను ఏర్పాటు చేసింది. నిత్యం భారీ సంఖ్యలో భక్తులు ఇక్కడికి చేరుకుంటున్నారు. యాత్రకు వెళ్ళడానికి రిజిస్ట్రేషన్ కోసం ఎంత సమయం అయినా ఈ శిబిరాల్లో వేచి చూస్తున్నారు. మే 19న మళ్లీ ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభిస్తామని గతంలో చెప్పగా.. ఇప్పుడు మే 31 వరకు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ నిలిపివేయడంతో ఇక్కడికి వచ్చిన భక్తులకు నిరాశే ఎదురైంది. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మరో పదిరోజుల పాటు రిజిస్ట్రేషన్ కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.టూర్, ట్రావెల్స్ వ్యాపారులు అసంతృప్తి హరిద్వార్‌లోని స్థానిక టూర్, ట్రావెల్ వ్యాపారులతో సమావేశం నిర్వహించి.. మే 31 వరకు చార్ ధామ్ కొత్త భక్తులను ఆహ్వానించవద్దని ఆదేశాలు ఇచ్చారు. మే 15 నుంచి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ మూసివేయబడిన తర్వాత.. వేలాది మంది పర్యాటకులు హరిద్వార్‌లోని హొటల్ ధర్మశాలలో ఉన్నారు. రిజిస్ట్రేషన్ తెరిచే సమయం కోసం వేచి చూస్తున్నారు. ఇలా చార్ ధామ్ యాత్ర కోసం వేచి చూస్తున్న 1750 మంది భక్తులను చార్ ధామ్ యాత్రకు పంపినట్లు డీఎం ధీరాజ్ సింగ్ గర్బ్యాల్ తెలిపారు. ఇతర వ్యక్తులను గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే.. కొత్త రిజిస్ట్రేషన్లు కౌంటర్లను ప్రస్తుతానికి మూసివేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో హరిద్వార్ టూర్ అండ్ ట్రావెల్స్ వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.